@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక


ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | శనివారం 11, జనవరి 2025 | పేజీలు: 04

## ఎమ్మెల్యే మేఘారెడ్డి






# ప్రజల్లో ఉన్నారా?



- రాష్ట్రంలో 28 మంది ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం అసంతృప్తి
- వనపర్తి ఎమ్మెల్యే ఏ స్థానంలో ఉన్నాడనే చర్చ..
- ప్రజలకు చేరువైనట్లు కాంగ్రెస్ వర్గాల విశ్వాసం
- భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మరికొన్ని వర్గాలు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్- (జి.శ్రీనివాసయాదవ్ జగత్‌పల్లి):

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజలకు చేరువలో ఉన్నాడా? ప్రజలతో మమేకమవుతు న్నాడా.? ఏ స్థాయిలో ఎమ్మెల్యేకు గుర్తింపు వచ్చిందో అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఇప్పుడిప్పుడే మొద లైంది. రాష్ట్రవ్యాప్తంగా 28మంది ఎమ్మె ల్యేలు ప్రజలకు దూరంగా రెడ్ జోన్‌లో ఉండటం 37మంది ప్రజలతో కొద్ది మేర చేరువలో ఆరెంజ్ జోన్‌లో ఉండటం మరికొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు నియోజకవర్గానికి పూర్తిగా దూరంగా ఉన్నట్లు రెడ్ జోన్‌లో ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఏజెన్సీతో సర్వే చేయించినట్లు తెలుస్తోం ది. ఇందుకు బలాన్ని చేకూర్చేందుకు పలు ప్రధాన పత్రికల్లో వార్తా కథనాలు సైతం ప్రచురితమైన సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రజలతో పూర్తిస్థాయిలో మమేక మయ్యాడా? 50నుంచి మిగతా 2లో..

## బిఆర్ఎస్ నేత కేటీఆర్‌పై మరో కేసు

**ఏసీబీ విచారణ అనంతరం అనుమతి లేకుండా ర్యాలీ తీశారని ఆరోపణ**

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు బంజారాహిల్స్ పోలీసులు షాక్ ఇచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. గురువారం ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించిన సంగతి తెలిసిందే. అయితే విచారణ అనంతరం ఎటువంటి అనుమతి లేకుండా ఏసీబీ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ కేటీఆర్ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు మిగతా 2లో..





## 26నుంచి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, మిగతా 2లో..

### ఆదివాసీలకు వరాల జల్లు

- ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు
- ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాల కల్పన
- ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం
- ఆదివాసీలపై ఉద్యమ కేసులు తొలగించేందుకు చర్యలు
- ఆదివాసీ సంఘాల నేతలో సమావేశంలో సిఎం నిర్ణయం

వివరాలు 02లో..



## ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటన

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య
- మరో అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిల పేర్లు వెల్లడి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. మిగతా 2లో..



## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

- ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశం
- గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ 24కు వాయిదా

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప2 మిగతా 2లో..






## నేటి నుంచి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు

- మళ్లీ 18న తెరుచుకోనున్న బడి తలుపులు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
శనివారం 11, జనవరి 2025

# 26నుంచి రైతు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాము లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికా ర్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వా టిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకో వాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోం దని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభు త్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలి పారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరు గుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటన లు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచే యాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవం తంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవస రం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవ సాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బం దీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించా రు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.

## ఆదివాసీలకు వరాల జల్లు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధుల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా.. ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదీవాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా.. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు.

ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం.. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా.. ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు.

ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి.. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.. స్పెషల్ డ్రైవ్ గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజల్లో ఉన్నారా?

(మొదటి పేజీ తరువాయి..)

90% మధ్యలో ఉన్నాడా? లేక 50 శాతానికంటే మెరుగ్గానే ఉన్నాడా? ఇలా ఎవరికి వారు చర్చించుకుంటు న్నారు. 2023 ఎన్నికల్లో అనూహ్యంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా తెరపైకి వచ్చి అఖండ విజయం సాధించిన మేఘారెడ్డి ఎమ్మెల్యేల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్న జాబితాలో ఏ జోన్ లో మన ఎమ్మెల్యే ఉన్నాడని తేట తెల్లం కాకపోవడంతో రాజకీయ విశ్లేషకులు, వనపర్తి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విభిన్న కోణాల్లో లెక్కలు వేసుకుంటుండడం ఆసక్తి రేపుతోంది.

**ఎవరి లెక్క వారిదే..**

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలకు చేరువయ్యాడని ప్రతి కార్యకర్తను, సామాన్య పౌరుడిని సైతం నేరుగా కలిసేందుకు అవకాశం ఇస్తూ వారి సాధక బాధకాలను పంచుకుంటున్నాడని అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉండడం వల్లే నాలుగు ఏళ్ళ తర్వాత వచ్చే ఎన్నికల్లోను ప్రతిపక్ష బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే మెగా రెడ్డి అవకాశం ఇవ్వడని సాక్షాత్తు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లు సైతం వనపర్తి పర్యటనలో అనేక సందర్భాల్లో పునరుద్ఘాటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి గ్రీన్ జోన్ లోని ఉండి ఉంటాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ లో సమన్వయం కుదరని కొందరు నాయకులు, కార్యకర్తలు అక్కడక్కడ కొందరు మేధావులు ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆశించిన స్థాయిలో ప్రజలకు ఇంకా చేరువ కాలేదని అంటున్నారు. నియోజకవర్గంలోనూ పూర్తిస్థాయిలో సామాన్య ప్రజలు ఆయన ముఖం ప్రత్యక్షంగా ఎరుగరని 'హస్తం' హవా తోనే శాసనసభ ఎన్నికల్లో గెలిచాడని వాదిస్తుండగా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల సమయంలో తక్కువ సమయం ఉండడంవల్ల ప్రజలను ప్రత్యక్షంగా కలవలేకపోయారని ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రతినిత్యం మండలాలు, గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నాడని, అహంకార రాజకీయాలకు కాకుండా ఆత్మీయ రాజకీయాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుండడం వల్లే విశేష ప్రజాదరణ పొందుతున్నారని అంటున్నారు. రాష్ట్ర ప్రజా ప్రతినిధులుగా ఏలిన వారి కంటే ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా ఊరూరా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 559 యూనిట్ల రక్తదానం చేయడం ప్రజలతో మమేకానికి నిదర్శనమని వాదిస్తున్నారు. రాష్ట్రంలో 28 మంది ఎమ్మెల్యేల్లో ఎవరి పనితీరు ఎలా ఉన్నా కాలక్రమంలో స్థానిక సంస్థలు, వచ్చే ఎన్నికల కాలమానమే అసలైన గ్రీన్ జోన్ కు ప్రతీక అని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్న రహస్య జాబితాలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఏ జోన్ కిందకు వస్తాడు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మెగారెడ్డిలకే తెలిసే అవకాశం ఉంటుంది. లేదంటే ఎలాగూ కాలక్రమేనా బహిర్గతం అయ్యే అవకాశం కూడా ఉంటుంది.

## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

**- 23మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్**

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్లో భాగంగా రూ. 5.29 కోట్ల మోసాలకు పాల్పడ్డ 23 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ సైబర్ చీటర్స్ ఉత్తర ప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తెలంగాణలో వీరిపై 30 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు పోలీసులు. పోలీసులు అరెస్ట్ చేసిన కేటుగాళ్లు దేశవ్యాప్తంగా 328 కేసుల్లో నిందితు లుగా ఉన్నారని.. ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, ఏపీకే, జాబ్ ఫ్రా డ్ కేసుల్లో మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు పోలీసులు. 70 ఏళ్ళ బాధిత వృద్ధుడు మొబైల్ హ్యాక్ అయ్యి రూ1.9 కోట్లు మోసపోయాయని ఫిర్యాదు చేయగా.. ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు పోలీసులు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అంటూ మొబైల్ కి వచ్చే మెసేజ్ లలో ఉన్న లింకులను ఎట్టి పరిస్థితిలో క్లిక్ చేయొద్దని.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీలు వంటి కీలక సమాచారాన్ని ఇవ్వొద్దని సూచించారు పోలీసులు.

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

**- తెలంగాణకు రూ.3,637, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు**

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10: దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

(మొదటి పేజీ తరువాయి..)

సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వ స్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కి సలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుం ది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.

## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?: హరీష్‌రావు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10: గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు.

## నేటి నుంచి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు

(మొదటి పేజీ తరువాయి..)

కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కేటీఆర్‌పై మరోకేసు

(మొదటి పేజీ తరువాయి..)

సృష్టించారంటూ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కాగా, ఇప్పటికే ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు మెడకు చుట్టుకుని కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాజాగా మరో కేసు నమోదు అవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి..)

నిజామాబాద్ -అదిలాబాద్- కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది. అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

## వరంగల్‌లో జర్నలిస్టు అరెస్టు

వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10:తెలంగాణలో కేసుల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. తాజాగా ఓ జర్నలిస్టును పోలీసులు అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని జర్నలిస్టును అక్రమంగా అరెస్టు చేశారు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో వెలుగు చూసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్ట్ పెడుతున్నారని గురువారం రాత్రి 11 గంటల సమయంలో జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ని వర్ధన్నపేట ఏఎస్‌ఐ రాజు పోలీస్ స్టేషన్‌కి పిలిపించారు. రాత్రి 11:30 గంటల సమయంలో రాజకుమార్‌ని కస్టడీలోకి తీసుకుంటున్నామని, వీడియోలు తీయనియకుండా, మాట్లాడినీయకుండా కారులో ఎక్కించుకొని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నుండి జాఫర్ గాడ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అక్కడి నుండి పాలకుర్తికి తీసుకెళ్తామని చెప్పిన పోలీసులు.. ఇప్పటివరకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా రాజకుమార్ ఆచూకీ లేని పరిస్థితి ఉందని ఆర్జీటీవీ సిబ్బంది పేర్కొన్నారు.

## గుండెపోటుతో గని కార్మికుడి మృతి

పెద్దపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10: సింగరేణి సంస్థ జీడికే- 2 గనిలో గుండెపోటుతో ఓ కార్మికుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నరేష్ కోల్ కట్టర్ కార్మికుడు మొదటి షిఫ్ట్ డ్యూటీకి వెళ్లాడు. ఆయనకు మాస్టర్ పడే సమయంలో గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. సకాలంలో అంబులెన్స్ రాకపోవడం వల్లనే కార్మికుడు మృతి చెందాడని కార్మికులు ఆరోపిస్తున్నారు. నరేష్ మృతిని ప్రమాద సంఘటనగా గుర్తించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నరేష్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి**

జనగామ, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10: జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కొడకండ్ల మండలం గిర్ని తండా వద్ద హైవేపై డీసీఎం-తుఫాన్ వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతులు సూర్యాపేట జిల్లా ఈటూరు వాసులుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యాదగిరిగుట్టలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

యాదాద్రి భువనగిరి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 10: యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 5:15 నిమిషాలకు గరుడ వాహనంపై యాదగిరీశుడు ఉత్తరద్వార దర్శన మిచ్చారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షపుష్పార్చన, ఆర్జిత సేవలు రద్దు చేశారు. అలాగే నేటి నుంచి ఈ నెల 15 వరకు యాదగిరిగుట్టలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు. 6 రోజుల పాటు అలంకార సేవల్లో లక్ష్మీనరసింహ స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# తాగునీటి ఇబ్బందులు ఉండకుండా మిషన్ భగీరథ పైపులైనుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 10

పదర మండలంలోని వివిధ గ్రామాలకు శాశ్వత మంచినీటి చర్యలు, తాత్కాలికంగా ఎదురవుతున్న సాంకేతిక లోపాలను అధిగమించేందుకు ప్రజల అవసరాల నిమిత్తం మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక పైప్ లైన్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని అందుకోసం ప్రభుత్వం రూ. 38.50 లక్షల నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అందుకు సంబంధించిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదర మండల కేంద్రం శివారులో ఉన్న పేట్ పై నుంచి వంకేశ్వరం గ్రామం వరకు ఆ తదుపరి గ్రామాలకు ఎలాంటి తాగునీటి ఇబ్బం దులు తలెత్తుతున్న నేపథ్యంలో.. ఇకనుండి ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అన్ని గ్రామాలకు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ నీటి సరఫరా శాశ్వత పరిష్కారం జరగనుందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం కృతనిత్యం తో పని చేస్తుందని, మండలం లో సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు, వివిధ ఆలయాల నిధులు కేటాయించడం జరిగిందని, ఆలయాలలో భక్తి పరవశం మరింత పెంచాల్సిన అవసరం ఉందని వీటితో పాటు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఇతరులకు సహాయపడేలా కృషి చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అంతకుము పదరా మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నమూనా భవనానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని శ్రీకృష్ణ ఆలయ మరమ్మత్తుల కోసం రూ. 15 లక్షల ప్రొసీడింగ్ ను ఆలయ కమిటీకి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ హేమలత, కుంద మల్లికార్జున్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామినిదర్శించుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



నేటి ఫోకస్ న్యూస్( కౌడిపల్లి) జనవరి 10

కౌడిపల్లి మండల్, వెల్మకన్య రాయగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం సుహాసిని రెడ్డి , కౌడిపల్లి గ్రామానికి చెందిన శివ ఆంజనేయులు దంపతులు, కిషోర్ గౌడ్,వెల్మకన్నె గ్రామ స్తులైన రాజేందర్, రాకేష్ చిరంజీవి, సునీల్ యాదవ్ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు చేరుకోవడం జరిగింది.



## ముందస్తు సంక్రాంతి సంబరాలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 10

పెద్ద వంగర మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా సంక్రాంతి సంబురాలను శుక్ర వారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేశారు. ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠ శాలలో విద్యార్థులు గాలిపటాలు ఎగురవే కారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు..!

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డి.రాజేష్ బాబు.

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 10




సమాజంలోని బాలబాలికల సంరక్షణ కొరకు స్నేహ పూర్వకమైన న్యాయ సేవలు అందించాలన్న లక్ష్యంతో గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ సబిత ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు తెలిపారు. గురు, శుక్రవారాలు రెండు రోజుల పాటు ఈ కమిటీలోని సభ్యులందరికీ వివిధ రకాల రిసోర్స్ పర్సన్స్ ద్వారా జెజెపి ఆక్ట్, ఫోక్సో ఆక్ట్, సిడబ్ల్యూసి కమిటీ బాధ్యతలు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సంస్థ యొక్క బాధ్యతల గురించి వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. (డిఎల్ఎస్ఏ) నిర్వహణలో ఏలాంటి తప్పులకు తావివ్వకుండా, స్వచ్ఛందంగా పనిచేస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా సభ్యులకు సూచించారు. 18 ఏళ్ల లోపు చిన్నారులు బాధితులుగా, సాక్షులుగా, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నవారుగా గుర్తించినప్పటికీ ఏ సందర్భంలోనూ వాళ్ళకు అవమానం జరగకుండా చిన్నారులతో స్నేహ పూర్వకంగా మెలిగి సేవలందించాలన్నారు. ఉజ్వల, సఖి, షీటీం, భరోసా, బాల సదన్ తదితర అన్ని రకాల ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని పిల్లల ఎదుగుదల కోసం కృషి చేయాలన్నారు. అంతకుముందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ... ప్యారాలీగల్ లాయర్లు, ప్యారా లీగల్ వాలంటీర్స్ రోల్ అండ్ రెస్పాన్సిబిలిటీస్ గురించి క్లుప్తంగా వివరించారు. నిస్సహాయులకు ఉచిత న్యాయ సేవలు అందించడానికి సంస్థ తరపున న్యాయవాదులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని కేసు ఫైల్ చేసిన రోజు నుండి అప్పీలు ఫైనల్ వరకు బాధ్యత వహిస్తారన్నారు. మొదటి రోజు ఏఎస్పి రామేశ్వర్ మాట్లాడుతూ... చిన్నారులకు ఏ సందర్భంలోనూ చేతులకు హాండ్కప్స్ వేయద్దని, రాత్రి వేళల్లో వారిని స్టేషన్లో ఉంచుకోవడానికి వీల్లేదన్నారు. పిల్లలతో వ్యవహరించే క్రమంలో యూనిఫామ్ ధరించడం కూడా నిషేధమన్నారు. జేజేబి బోర్డు సభ్యురాలు గిరిజ ప్రీతి మాట్లాడుతూ.. మూట సహాయం కాకుండా కేవలం మాట సహాయం చేసి సమాజంలోని పిల్లలు, మహిళలు, వృద్ధులు దివ్యాంగులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. అంతకుముందు సైకాలజిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అంబుజా మాట్లాడుతూ.. మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లల పట్ల వివక్ష చూప్పొద్దన్నారు. చిన్నపిల్లల మానసిక స్థితి గురించి మానసిక సంరక్షణ గురించి వారిని ఎలా కాపాడుకోవాలో అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగలెర్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ లక్ష్మణ్ రావు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీశైలం, జిల్లా విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ వెంకటయ్య, దేవిక, కేశవరెడ్డి, రాజు, బాలరాజు డిఎల్ఎస్ఏ కమిటీ సభ్యులు గుండూరు శ్యాంసుందర్, మల్లేష్, బాలస్వామి, తిరుపతయ్య, మల్లీశ్వరి, పార్వతమ్మ ఇతర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





## వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్న పులిమామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) జనవరి 10

సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామం నందు స్వయంభుగా వెలసిన శ్రీ గోదా సమేత అద్భుత వెంకటేశ్వర స్వామివారిని ఈ రోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తమ సతీమణి పులిమామిడి మమత, కుమారుడు మనోజ్ లతో కలిసి ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించు కోవడం జరిగింది. తదుపరి ఆలయకమిటీ వారు పులి మామిడి రాజును దుశ్యాలువాతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ క్షత్రజ్ఞులు, అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, సభ్యులు సుధాకర్ గుప్తా శ్రీనివాస్, రుమాండ్ల రాజు, జగదీశ్వర్ పంతులు, షోలాపురం రాజు, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయస్సు తగ్గించాలి

**టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 10



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును తగ్గిం చాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ డిమాండ్ చేశారు. మండల కేం ద్రంలో శుక్రవారం విలేక రులతో మాట్లా డుతూ.. గత ప్రభుత్వం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లిం చాల్సిన బిల్లులు చెల్లించక అనైతిక నిర్ణయం తీసుకుందని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగా వకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూ టీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్కాష్మెంట్ ,జెడ్పి జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించలేకనే ప్రభుత్వం అనైతిక నిర్ణయాలతో మార్చి 2024 నుండి రిటైర్ అయినటువంటి ఏ ఉద్యోగికి, ఉపాధ్యా యులకు చెల్లింపులు చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. రిటైర్మెంట్ వయస్సు పెంచడంతో ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బ తీస్తుంద తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారు.

# నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అడ్వకేట్ రాజేందర్‌కు సన్మానం

- ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి మరియు సిబ్బంది

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 10



బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి లాయర్ మరియు నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన అడ్వకేట్ రాజేందర్ కు ఈ సందర్భంగా వారిని వారి స్వగృహం నందు శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున ప్రిన్సిపాల్ పరంగి రవి ఆధ్వర్యంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్, అడ్వకేట్ రాజేందర్ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృకి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి,అధ్యాపకులు డాక్టర్ వెంకటయ్య,బి.జాన్ బాబు,డాక్టర్, కే అశోక్ కుమార్,డాక్టర్ జి, లక్ష్మ గౌడ్, డాక్టర్ కృష్ణ గోపాల్, డాక్టర్ కె ఈశ్వర్ లాల్,మల్లయ్య, గోపాల్, గాయత్రి, అధ్యాపకేతర సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి నరసింహారావు, రికార్డు అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్.

(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి )జనవరి10

హైదరాబాద్ తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంలో తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకొని స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధించుటకై పలు కీలకమైన విషయాలను తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారితో చర్చించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారికి, అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథ మంత్రులకు, ఎమ్మెల్యేలకు మరియు నాయకులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పిరమిడ్ ధ్యాన ప్రచారకులు దత్తు మాస్టర్, పీపుల్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ నిర్మల రాణి మరియు వివిధ జిల్లాల ప్రముఖులు పాల్గొన్నారు.

# శబరిలోని అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



**అయ్యప్ప ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలి: శ్రీ గణేష్.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 10:

41 రోజుల అయ్యప్ప స్వామి దీక్ష అనంతరం శబరి మలలోని అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి సమర్పించి, అయ్యప్ప స్వామిని దర్శించుకున్న, కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వ ర్యాలతో ఉండాలని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో తెలంగాణ అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చెం దాలని, అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. గురువారం బొల్లారంలోని అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి కట్టుకొని, ఎమ్మెల్యే తన అనుచర స్వా ములతో కలిసి శబరిలోని అయ్యప్ప దేవాలయానికి బయలుదేరారు.





# బిజెపి కంటోన్మెంట్ నియోజకవర్గం నూతన వార్డు అధ్యక్షులు ఎన్నిక.

- నూతన అధ్యక్షులను అభినందిస్తున్న రామకృష్ణ.
- మరోసారి నామినేటెడ్ సభ్యుడుగా ఎన్నికైన రామకృష్ణ శుభాకాంక్షలు.


ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 10:

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కంటోన్మెంట్ లో గులాబీ జెండా ఎగరవేయడానికి, బిజెపి నూతన వార్డుల అధ్యక్షులు వార్డుల వారీగా పార్టీని బలోపేతం చేయాలని, కంటోన్మెంట్ బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ అన్నారు. ఇటీవల నూతనంగా వార్డుల వారీగా అధ్యక్షులుగా నియమితులైన వారిని తన కార్యాలయంలో ఆయన అభినందించారు. మరోసారి నామినేటెడ్ సభ్యులుగా ఎన్నికైన రామకృష్ణ నూతన వార్డుల అధ్యక్షులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నూతన వార్డుల అధ్యక్షులు, 1వ వార్డు అధ్యక్షుడు జైపాల్ రాకేష్, 2వ వార్డు అధ్యక్షుడు మండుల శ్రావణ్, 3వ వార్డు అధ్యక్షుడు ఐతా అరుణ్, 4వ వార్డు అధ్యక్షుడు సచిన్ ఖంకే, 5వ వార్డు అధ్యక్షుడు బల్దా సంతోష్ కుమార్, 6వ వార్డు అధ్యక్షుడు ప్రతీక్ లోధా, 7వ వార్డు అధ్యక్షుడు బి.సి పవన్ కుమార్, 8వ వార్డు అధ్యక్షుడు పింజర ప్రవీణ్, 150వ డివిజన్ అధ్యక్షుడు బన్సిలాల్ జితేంద్ర కుమార్ లు ఎన్నికయ్యారు. ఒకటవ వార్డు అధ్యక్షుడు జైపాల్ రాకేష్ మాట్లాడుతూ... నూతన నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయడం కోసం నూతన అధ్యక్షులు అందరం సమిష్టి కృషితో, కంటోన్మెంట్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు.






# డిటెక్టివ్‌గా మమ్ముట్టి



**మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన** పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు. తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.

# బాలకృష్ణతో నటించడం అదృష్టం: ప్రగ్యా జైశ్వాల్



**'ఇందులో నా పేరు కావేరి.** అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

# సాయికుమార్ 50ఏళ్ల ప్రస్థానం

**సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు** సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మిం చారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా 1975లో జనవరి 9న రిలీజ్ అయింది. అంటే నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్ గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్ ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జై లవకుశ, రాజా ది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకు గాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్-టీవీ 9 అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' నిపించుకున్నారు సాయి కుమార్.

